# Vikasith Krishi Sankalp Abhiyan concluding program

The concluding program of Vikasith Krishi Sankalp Abhiyan was conducted by Krishi Vigyan Kendra, Tuniki at Sangaipet (V) Kulcharam (M) Medak (D) on 12-06-2025. During this program Dr.Shaik N Meera, Director, ICAR - ATARI - X, has stressed that crop diversification combined with modern agricultural practices, value addition of the produce will improve the net returns of the farmers. Advocated that by following natural and organic farming practices will improve soil health by improving soil organic carbon and also stressed that this methods will reduce environmental pollution and also improve the health of the producer and consumer and also encouraged the farmers to take up vegetable cultivation to meet the ever rising demand of the vegetables and also created awareness about importance of pulses, oilseeds, millets cultivation and adding value to them through processing. Dr. V K.Singh, Director ICAR - CRIDA has explained about the importance of soil organic carbon in maintaining soil health. Explained about the advantages of drone applications in agriculture scenarios.Dr. R. Mahinder Kumar, Principal Scientist and Head, Agronomy and Crop Production, ICAR - IIRR, has explained about the package of practices of paddy for obtaining higher yields through sustainable ways .Dr. Gangaiah, Principal Scientist Agronomy ICAR - IIMR has explained about the importance of nutritional values of millets and their role in promoting the healthy life style of consumers.Dr. R.D.Prasad Principal Scientist, ICAR - IIOR has explained about cultivation practices of oilseed crop and created awareness regarding the crop diversification.Dr. Sambhaji Dattatray Nalkar, Senior scientist and Head, KVK TUNIKI has explained about the various activities taken up by KVK TUNIKI in Medak and Siddipet district as apart of VIkasith Krishi Sankalp Abhiyan program.Success story was shared by the farmer where he has adopted seed production of paddy and achieved good results.

Later farmers have interacted with the Scientist on wide range of topics like stem borer management and requested to develop stem borer resistance varieties, availability of quality seed material at village level, management of money menance, establishing custom hiring centre where drones are also made available. The program was attended by Dr. Shaik N Meera, Director ICAR ATARI X, Dr. V. K. Singh, Director, ICAR - CRIDA, Dr. Mahender Kumar, PS & Head, Agronomy and Crop Production, ICAR IIRR, Dr. Sai Prasad, PS & Head, Plant Breeding and Crop Improvement, ICAR IIRR, Dr. AS Hari Prasad, PS & Head, Hybrid Rice, ICAR IIRR, Dr. Gangaiah, Principal Scientist Agronomy ICAR - IIMR,Dr. Chinnababu Naik, Senior Scientist, ICAR IIRR, Dr. Papa Rao, Scientist, ICAR IIRR, Drm Basawaraj, Scientist, ICAR IIRR, Dr. Sarvanan, Senior Scientist, NBPGR, Dr. Bhaskar, Scientist,NBPGR, Dr. T. Suresh Kumar, Director of Extension, SKLTSHU, Dr. Kishan Kumar , Director of Extension, PVNRTVU, Vinay Vincent, DAO, Medak, Dr. Sambhaji Dattatray Nalkar, Senior Scientist and Head, Dr. N Prathap Reddy, SMS (Agronomy), Ravi Kumar. P, SMS (Plant Protection), Swetha, MAO, Kulcharam, Rajashekar, AEO, Venkat Rami reddy garu, Chairman, Manjeera FPO and total of 215 farmers have participated in the program.





నమస్తే తెలంగాణ

# పంట మార్పిడితో అధిక లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కొల్చారం, జూన్ 12: పంట మార్పిడితో రైతులకు లాభాలు చేకూరుతాయని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు తెలిపారు. మండలంలోని సంగాయిపేటలో ఏవో శ్వేతకుమారి ఆధ్వర్యంలో గురువారం వికసిత్ సంకల్ప అభియాన్ కృషి ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. పంట మార్పిడి ద్వారా నేలలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ షేక్ ఎన్ మీరా, డైరెక్టర్ అటారి జోన్-x, డాక్టర్ వికే సింగ్, డాక్టర్ మహేందర్ కుమార్, సురేశ్ కుమార్, కిషన్ కుమార్, యస్‌డి నల్కర్, ప్రతాప్‌రెడ్డి, రవికుమార్, వినయ్ విన్సెంట్, ఏవో శ్వేతా కుమారి, ఏఈవో రాజశేఖర్, కోరమాండల్ ప్రతినిధి శ్యామ్‌సుందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

13/06/2025 | Medak | Page : 4
Source : https://epaper.ntnews.com/

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
13 Jun 2025 - Page 20

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో

# అధిక దిగుబడులు





శాస్త్ర వేత్త డాక్టర్. షేక్ .ఎన్. మీరా,

కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 12 : వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు కార్యక్రమం గురువారం మండలం లోని సంగాయిపేట గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. షేక్ .ఎన్. మీరా, డైరెక్టర్ అటారి జోన్ - %౩% మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంట మార్పిడి చేస్తూ అలాగే పండించిన పంటకి విలువని జోడించినప్పుడు అధిక లాభాలు పొందుతారని రైతులకు సూచించడం జరిగింది. అలాగే డాక్టర్ వి. కే. సింగ్ డైరెక్టర్ క్రీడా మాట్లాడుతూ నెలల్లో సేంద్రియ కార్బనాన్ని పెంపొందిస్తూ నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ మంచి దిగుబడులు సాధించాలని వివరించారు అలాగే వ్యవసాయంలో డ్రోన్ వల్ల కలిగే లాభాలను గురించి కూడా వివరించడం జరిగింది.అలాగే భారతీయ వరి పరిశోధన సంస్థ నుండి డాక్టర్ మహేందర్ కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ మాట్లాడుతూ వరిలో కలుపు మరియు పోషక యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సురేష్ కుమార్ , డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, ( ఎస్ కే ఎల్ టీ ఎస్ హెచ్ యు) డాక్టర్ కిషన్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, ( పియుఎస్ ఆర్ టీవియు) మరియు వివిధ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పాల్గొనారు అలాగే కృషి విజ్ఞాన కేంద్ర, సీనియర్ సైంటిస్ట్ హెడ్ డా.యస్.డి.నల్కర్, డా.యన్.ప్రతాప్ రెడ్డి, పి.రవి కుమార్, డి.ఎ.వో వినయ్ విన్సెంట్, యం.ఎ.వో. శ్వేత, ఏఈఓ రాజశేఖర్ , కోరమాండల్ ప్రతినిధి శ్యామ్ సుందర్ రెడ్డి , మంజీరా వ్యవసాయ సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు రైతు సోదరులు పాల్గొనారు.



# ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో శాస్త్రవేత్తలు

కొల్చారం(నర్సాపూర్): రసాయన ఎరువులతో నిస్సారంగా మారుతున్న నేపథ్యంలో భూములను కాపాడుకునేందుకు రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. గురువారం మండలంలోని సంగాయిపేట గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, కృషి విజ్ఞాన కేంద్రం తునికి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏటీఏఆర్ఐ జోన్-గీ డైరెక్టర్ డా.షేక్ ఎన్ మీరా మాట్లాడారు. ముఖ్యంగా రైతులు సేంద్రియ ఎరువుల వాడకం, ప్రత్యామ్నాయ పంటల ద్వారా అధిక దిగుబడి సాధించి, ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన సాంకేతికతను అందించడమే ప్రధాన అంశంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. ప్రస్తుతం అనుకూలంగా ఉన్న రంగంలో రాణించేందుకు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రైతులు వ్యవసాయంలో తమకు ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా సలహాలు, సూచనలు అందించారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు తెగుళ్లను తట్టుకొని, అధిక దిగుబడులను ఇచ్చే కొత్త వంగడాలను వృద్ధి చేసి రైతులకు అందించాలన్నారు. మార్కెట్లో వందల్లో విత్తన రకాలు ఉండటంతో ఎన్నుకునే విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ వ్యవసాయ విత్తనోత్పత్తి ద్వారా విత్తనాలను రైతులకు అందించాలని శాస్త్రవేత్తలు కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వికే.సింగ్ , మహేందర్ కుమార్, ఆర్.డి ప్రసాద్, గంగయ్య, సురేష్ కుమార్, కృష్ణ, ఎస్.డి నల్కర్, కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త ప్రతాపరెడ్డి, ఎఫ్‌పీఓ చైర్మన్ వెంకట్ రెడ్డి , రైతులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంట మార్పిడి చేసినప్పుడే అది కదిగిబడులు....

**మెదక్ జిల్లా /కొల్చారం /( తెలంగాణ సమాజం ప్రతినిధి ) ( జూన్ 12 )**

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంట మార్పిడి చేసినప్పుడు అధిక దిగుబడులు వస్తాయని సూచించిన వ్యవసాయ అధికారులు.వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు కార్యక్రమం గురువారం మెదక్ జిల్లాలోని సంగాయిపేట గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. షేక్ .ఎన్. మీరా, డైరెక్టర్ అటారి జోన్ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంట మార్పిడి చేస్తూ అలాగే పండించిన పంటకి విలువని జోడించినప్పుడు అధిక లాభాలు పొందుతారని రైతులకు సూచించడం జరిగింది. అలాగే డాక్టర్ వి. కే. సింగ్ డైరెక్టర్ క్రీడా మాట్లాడుతూ నెలల్లో  సేంద్రియ కార్బనాన్ని పెంపొందిస్తూ నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ మంచి దిగుబడులు సాధించాలని వివరించారు. వ్యవసాయంలో డ్రోన్ వల్ల కలిగే లాభాల గురించి కూడా వివరించడం జరిగింది.  భారతీయ వరి పరిశోధన సంస్థ నుండి డాక్టర్ మహేందర్ కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ మాట్లాడుతూ వరిలో కలుపు మరియు పోషక యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ సురేష్ కుమార్ ,  డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, స్కూల్తుష్, డాక్టర్ కిషన్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్,  వివిధ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర, సీనియర్ సైంటిస్ట్ %�ड% హెడ్ డా.యస్.డి.నల్కర్, డా.యన్.ప్రతాప్ రెడ్డి, పి.రవి కుమార్, డి.ఎ.వో వినయ్ విన్సెంట్, యం.ఎ.వో. శ్వేత, ఏఈఓ రాజశేఖర్ , కోరమాండల్ ప్రతినిధి శ్యామ్ సుందర్ రెడ్డి, రైతు సోదరులు పాల్గొన్నారు.

